# సన్యాసి

రావు వెంకటరంగనాయకులుగారు

శ్యామా! నువ్వునిజం చెపుతున్నావా? నేను నిన్ను మరచిపోగలనా? ఈ ఆశాలతని ముక్కలుముక్కలుగా తెంపేయనా? తండ్రిగారి కోపం...సంఘనియమానికి భయం.... ఆఖరుకలయిక......పరిణామం? హృదయం ముక్కలు ముక్కలుగా చేసేసుకోనా?

చంద్రా! నేనెప్పుడైనా నీతో అసత్యం చెప్పేనా? నేను చెప్పిందంతా నిజం. నువ్వు కలగనడంలేదు. నువ్వు పిచ్చివాడివికావు. నా సాహసానికి క్షమించు. సంధ్యాకాలం సమీపిస్తోంది. నాకిప్పుడు అంతిమ ఆజ్ఞ ఇయ్యి. ఇది మన అంతిమ సెలవు ఏమో! చంద్రా! ఏడుస్తున్నా వెందుకు చెప్పు?

శ్యామా! ఇప్పుడాజ్ఞ యెట్లు? నేను నీకు ఆజ్ఞ ఎలాయివ్వను! వెళ్లమని చెప్పలేను. ప్రేమముల్లు గుచ్చుకుంది--ఉండమనికూడా చెప్పలేను. నీతండ్రిఆజ్ఞ. సంఘనియమం...

మంచిది చంద్రా! నమస్తే. సాధ్యమైనంతవరకూ నన్నుమరచిపోవడానికి ప్రయత్నించు. తెలిసికో ఒకస్వప్నం, ఒకపిచ్చితనం.

## ౨

అయ్యో! నిష్ఠురహృదయమా! నీకు కొంచెంకూడా దయరాలేదేమి! చిన్ననాటి సహచరుణ్ణి విడిచిపెట్టడానికి కొంచెంకూడా దుఃఖంకలుగలేదు. సంఘనియమాలికి భయపడి నిత్యం నీరు పోస్తున్న ఒకలతని పెరికి పారవేశేసేనే!

శ్యామా! నీకు దయలేదా! సంఘం అని ఒక వంకపెట్టుకుని నేను బీదవాణ్ణనీ, దీనుణ్ణనితలచి నిరాకరిస్తున్నావా?

చంద్రా! క్షమించు. నీ అమాయిక ముఖం నేనెప్పుడూ మరచిపోను. పిచ్చితనంగా నీతో కఠోరంగా మాట్లాడాను. నువ్వు నన్ను కఠోరమైనదానిననితలచి మరచిపొమ్మని కోరుతున్నాను. నువ్వు నావల్ల కష్టపడవలదని కోరుతున్నాను. నేను నిన్నువిడిచిపెట్టి పోతున్నాని మనస్సు కష్టపెట్టుకోకు.

## ౩

చంద్రుని నివాసస్థలం ఒక చిన్నపట్టణం. బీదవాడు విద్యాపతి. తలిదండ్రులికి ఒకడే కొడుకు. అందరూ అతణ్ణిప్రేమించుచుండిరి. శ్యామా, చంద్రులు చిన్ననాటిస్నేహితులు. ఒకతరగతిలోనే చదువుకొనిరి. ఇద్దరికి అపూర్వమైన ప్రేమకలదు.

చాలసంవత్సరాలు గడిచాయి. చంద్రుని జాడలేదు. సమయంతో ప్రపంచంకూడా పరివర్తనశీలమైనది. చంద్రుడెక్కడున్నాడో, ఎక్కడికి వెళ్లిపోయాడో ఎవరికీ తెలియదు

ఎందుకు వెళ్లిపోయాడో ఒక్క శ్యామకే తెలుసును.

శ్యామ ఇంటిలో ఉదాసీనంగావుంటూ వుండేది. ప్రపంచమంతా ఆమెకి శూన్యంగా కనిపించింది. నాహృదయం ఇంత కఠోరమై పోయిందేమని అనుకుండేది. చంద్రుడు వెళ్లి పోవడానికి కారణం నేనేనని చింతించేది. అతడు యెక్కడకు పోయాడో ఏంచేస్తు న్నాడో తెలియదు. నేను సంఘనియమాల్ని తిరస్కరించి బయటికివచ్చేస్తే ఏమవుతుంది? ఏమీఅవదు. రెండురోజులు ఆందోళనగా వుంటుంది. తరువాత ప్రపంచకార్యక్రమం యథారీతి జరుగుతూనేవుంటుంది. చంద్రా! రా. ఒకమారు దర్శన మిచ్చిపో.

## ४

శ్యామతండ్రి చనిపోయాడు. ఇప్పుడు శ్యామా, ఆమె భర్తావచ్చి శ్యామతల్లి దగ్గరవుంటూ వుండిరి. శ్యామకూడా తన తలిదండ్రులికి ఒక్కతే సంతానం. శ్యామ తల్లికికూడా చంద్రుడంటే చాలాయిష్టం. అప్పుడప్పుడు చంద్రుని మాటలుచెప్పి రెండు మూడు అశ్రుకణాలు రాలుస్తూవుండేది. తల్లికి చంద్రుడు వెళ్లిపోవడంగురించి ఏమీ తెలియదు. శ్యామచంద్రుని శిథిలగృహమున ఒక చంద్రకుటీరం స్థాపించింది. కొద్దిసమ యంలో ఆకుటీరపు గొప్పదనం నాలుగు వైపులా వ్యాపించింది. అది సమీపంలో ఒక్కటే. ఈభవనం సార్వజనికకార్యాల్లో వినియోగింపబడుతూవుంది. ఒకపుస్తకాల యంకూడా స్థాపించి రెట్టింపుశోభ తెచ్చింది.

## ౫

చంద్రగ్రహనం ఆనాడు. శనివారం అందరూ త్రివేణీస్నానం చేయడానికి సరదా పడుతున్నారు. పట్టుదలగల సనాతనుల సంగతి చెప్పనక్కరలేదు. చాలామంది స్నానం చేశేసేరు, కొంతమంది చేస్తున్నారు. కొంతమంది స్నానంచేసి ఇవతలికి వచ్చేస్తు న్నారు. ఈసమయాన ఒకనావలో ఇద్దరు నవదంపతులు చిన్నపిల్లాడితో వచ్చిచేరారు. వారు ధనవంతులుగా కనబడుతున్నారు. ఒకనౌకరు ఇంతకుముందునుంచీ ఒడ్డున నిల బడియున్నాడు. పిల్లాడ్ని తీసుకుని అందరూ తీర్థంచూస్తూ ముందుకుసాగారు.

నవయువతి అప్పుడప్పుడూ ఆగుతూ వుండేది. బీదవాళ్లకి డబ్బులుఇస్తూ పోతూ వుండేది. ఆమె సాధువుల్ని ఈర్ష్యతో చూస్తూ నోటిలో గొణుక్కుంటూపో తూంది. దూరంగా వీరికారువుంది. (మోటారు) నవయువకుడు కొందరి పరిచితవ్యక్తు ల్తో మాట్లాడుచుండెను. చిన్నపిల్లాడు "అమ్మా, అమ్మా" అని గోలపెట్టడం మొద లెట్టాడు. కాని ఆ యువతి ఏదోధ్యానంలో నిమగ్నురాలై వుంది.

దగ్గరనే కొందరువ్యక్తులు ఒకసన్యాసిని చుట్టుకుని నిలబడివుండిరి. అతడు ఎవడో ఆదర్శపురుషుడని అతని కాంతివల్ల తెలు స్తోంది. అతడు పిచ్చివాడిలాగ కనబడు తున్నాడు.

యువతికూడా అతణ్ణిచూచింది. చూడ గనే హృదయంకంపించడం మొదలెట్టింది.

ముఖం ఎత్తినయింది. ఆమెహృదయం సం భాలించుకోలేకపోయింది. కన్నీరురాల్చింది. దగ్గరికిచేరింది. మంత్రముగ్ధురాలై నిలబడి పోయింది. సన్యాసిమాటలు ఆమెకి ఇష్టంగా ఉన్నాయి. ఎదుటవచ్చి నమస్కరించింది.

సాధువు యువతినిచూచి ఆశ్చర్యపడ్డాడు. "శ్యామా! నువ్విక్కడెక్కడ?" అన్నమా టలు నోటివెంట వెలువడ్డాయి.

యువతి ఆశ్చర్యంలో మునిగిపోయింది. ఆమెకి స్వప్నంలోకూడా ఆశలేదు అతడు కనిపిస్తాడని.

ఎవరు? చంద్రా! నీయీదశ? నువ్వీ వేషంవేసుకున్నావా? ఆ అన్నివిపత్తులికి నేనే కారకురాల్ని.

కాదు, శ్యామా! ఏకాంతజీవనం అతి సుఖకరమనిన్నీ నా కిందులోనే ఆనంద మున్నదనిన్నీ నేను నీతో చెపుతుండేవాణ్ని కానా? ఈ సమయాన నవయువకుడు కూడా వచ్చిచేరాడు. శ్యామ, సన్యాసికి అతణ్ణి (నవయువకుడగు తనభర్తని) ఎరుక పరిచింది. హృదయావేశాన్ని ఆపి శ్యామ, చంద్రుణ్ణి ఇంటికిరమ్మని పట్టుబట్టింది.

"రేపు" అని సజలనేత్రాల్తో జవా బిచ్చాడు.

## ౬

రెండవరోజున శ్యామ ఉల్లాసంగా చం ద్రుణ్ణి తీసుకురావడానికి వచ్చింది. కాని చంద్రుడు అక్కడలేడు. తూర్పువైపు అలా వెళ్లాడని ప్రజలవల్ల తెలిసింది. శ్యామ ఆదారిచూస్తూవుంది. కాని అతడు రాలేదు. అక్కడే ఒకచిన్నకాగితం పడివుంది. అది కాగితంకాదు.

ఉత్తరం. ఆమెతీసింది. అందులో ఇలా వుంది ——

శ్యామా!

ప్రపంచంస్వార్థంగలది. ప్రపంచంసుఖదుః ఖాలకి నిలయం. సేవాసుశ్రూషలు స్వర్గీయ వస్తువులు. నేను నిన్ను కలుసుకోలేకపోయి నందులకు విచారం. కష్టానికి క్షమించు.

నీఒక పరిచితవ్యక్తి. —హిందీనుండి

---

వినోదార్థమై యొక స్కాటుదేశీయుడు తన భార్యతోగూడ సముద్రతీరమునకు వెళ్లెను. ఆచట ఆతని భార్య సముద్రమున పెద్దఅలవచ్చి కొట్టుకొనిపోయెను. అంత నాతడు యింటికివెళ్లి భార్య శవము దొరికినట్లు వార్త వచ్చునని గనిపెట్టుకొనియుండెను. పదిహేనురోజుల కాతనికి క్రిందివిధముగ తంతివచ్చెను. "శవము దొరికినది. శరీరమంతయు చేపలు గరచుకొని యున్నవి." వెంటనే ఆతడు తిరిగి యిట్లు తంతినంపెను. "చేపలు యేరుకొని తిరిగి శవమును సముద్రములో విడువుడు."